మహిళలకు చీరల పంపిణీ



చిలకలగూడ : నాలులూరి నర్సింహా పబ్లిక్ వెల్ఫేర్ అసోషియేషన్ ఛైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా పలువురు మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. దసరా నవరాత్రి వేడుకలు, బతుకమ్మ సంబరాల నేపథ్యంలో తన తండ్రి నాగులూరి నర్సింహా జ్ఞాపకార్థం వందలాది మంది మహిళలకు చీరలను అందించినట్లు నాగులూరి సాయిబాబా తెలిపారు. సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

'గాంధీ'లో వరల్డ్ ఎగ్ డే

గాంధీఆస్పత్రి : నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ, ఏవియన్ వెట్స్ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో వరల్డ్ ఎగ్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతు ప్రతిరోజు మూడు, నాలుగు గుడ్లు తింటే ఆరోగ్యవంతమైన జీవితం సొంతం అవుతుందన్నారు. అనంతరం అవేర్‌నెస్ పోస్టర్‌ను ఆవిష్కరించి, గాంధీలో చికిత్స పొందుతున్న రోగులకు గుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజకుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్, ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులు రవీందర్‌రెడ్డి, సంజీవ్, వెంకటేశ్వరరావు, విష్ణుప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సందడి చేసిన మహిళలు

లాలాపేట: తార్నాక డివిజన్ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు. తార్నాక, లాలాపేట, శాంతినగర్, మాణికేశ్వర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని చౌరస్తాల్లో మహిళలంతా తీరొక్క పూలతో రంగు రంగుల బతుకమ్మలను తయారు చేసి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నేతి రాములు గుప్త, మడిపడగ శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. లాలాపేట చంద్రబాబునగర్‌లో బస్తీ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళలకు బహుమతుల ప్రదానం

సనత్‌నగర్: జెక్‌కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఉత్తమ బతుకమ్మలను తయారుచేసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిని చింతిరెడ్డి అనంతరెడ్డి కుమార్తెలు సునీత, కవిత, జ్యోతి, రెండో బహుమతిని ఇంద్రప్రస్థా అపార్ట్‌మెంట్‌కు చెందిన స్వాతి, మూడో బహుమతిని వాసవీ సెంట్రల్ కోర్టుకు చెందిన అనసూయలు గెలుచుకున్నారు. అలాగే స్రవంతి (వాసవీ ఇంద్రప్రస్థ), అనురాధ (ఆకృతి ఎవెన్యూ), మహేశ్వరి (వాసవీ డ్రీమ్స్)లకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అదేవిధంగా అందంగా బతుకమ్మలను తీర్చిదిద్దిన 20 ఏళ్ల లోపు యువతులు ఆరాధ్య (లక్ష్మీనివాస్), యశ్విత (వాసవి ఎవెన్యూ)లు సైతం బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు చింతిరెడ్డి ప్రభ, అన్నపూర్ణ, లంక హైమావతి, స్వప్న, విజయలక్ష్మీ, భాగ్యలత, కృష్ణకుమారి, శ్రీదేవి, జ్యోతి, రాజ్యలక్ష్మీ, సంధ్య, సృజన, మాధవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు



మహిషాసురమర్దిని అలంకారంలో బేగంపేట ప్రకాష్‌నగర్ భూలక్ష్మీ అమ్మవారు

దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. రోజుకొక అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తూ భక్తులను కనువిందు చేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో దుర్గాదేవి, బేగంపేట్ కట్టమైసమ్మ అమ్మవారు, ప్రకాష్‌నగర్ భూలక్ష్మీ అమ్మవారు మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో చండీహోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విజయదశమి రోజు శనివారం సాయంత్రం శమీపూజ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.



రాజరాజేశ్వరీనగర్ దుర్గామాత మండపం వద్ద కుంకుమార్చన..



అమ్మవారి సేవలో వెల్లాల రామ్మోహన్...



లాలాపేటలో అమ్మవారి పూజలో పాల్గొన్న పోలీసులు



తార్నాక చింతల్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న బస్తీ వాసులు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్



టీచర్స్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉపాధ్యాయిలు



బొల్లారంలో దుర్గా దేవి మండపంలో పూజలో పాల్గొన్న గజ్జెల నాగేష్



మహిషాసుర మర్దిని విశేషాలంకరణలో దండుమారమ్మ అమ్మవారు



బోయిన్‌పల్లిలో దుర్గ అమ్మవారి మండపాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్



అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి



మహిషాసురమర్దినిగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు



అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్



చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



చిలకలగూడ దుర్గామాత మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి



శ్రీనివాసనగర్ అయ్యప్ప భక్తసమాజం ఆధ్వర్యంలో అమ్మవారికి 108 రకాల నైవేద్యం సమర్పించిన దృశ్యం

మేడిబావి కనకదుర్గ ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు



గుర్తు తెలియని వృద్ధుడి మృతి

అడ్డగుట్ట: అనారోగ్యంతో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు.. సీతాఫల్‌మండి – ఆర్‌కే పురం రైల్వే స్టేషన్ల మార్గం మధ్యలో గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో సుమారు 65–70 ఏళ్ల మధ్య వయస్సు గల గుర్తు తెలియని వృద్ధుడు నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అక్కడిక్కడే ఒక్కసారిగా కుప్పకూలాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సదరు వ్యక్తిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఓపెన్ జిమ్‌లను ఉపయోగించుకోవాలి

చిలకలగూడ : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి కోరారు. సీతాఫల్‌మండి డివిజన్ బీదలబస్తీలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతిఒక్కరు వ్యాయామం చేయాలని సూచించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అనంతరం నామాలగుండు వీరాంజనేయస్వామి, చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంపాణి, నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, కందాడి నాగేశ్వరరెడ్డి, హరి, మద్దెర్ల శ్యామ్, ప్రభుగుప్తా, భాస్కర్‌గిరి, కీర్తిహర్షకిరణ్, శారదమల్లేష్, అనూష, మంజుల తదితరులు పాల్గొన్నారు.

జయప్రకాశ్ నారాయణ్‌కు ఘన నివాళి

లాలాపేట: సంపూర్ణ క్రాంతి ఉద్యమ నాయకులు, లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతి వేడుకలను శుక్రవారం తార్నాకలోని సమాజ్‌వాది పార్టీ(ఎస్పీ) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ వెంకట్రాజయ్య, ఎం. బాలూయాదవ్, పి. శ్రీనివాస్, డాక్టర్ జీవన్, రాజేష్, ఎం. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

• దొంగ అరెస్ట్

రసూల్‌పురా: తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని కార్ఖాన పోలీసులు అరెస్టు చేసి పదిలక్షల రూపాయల విలువ చేసే 123 గ్రాముల బంగారు, 202 గ్రా. వెండి ఆభరణాలు నగదు, సెల్‌ఫోన్, ఐదు వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పీఎస్‌లో తిరుమలగిరి ఏసీపీ రమేష్ సీఐ రామకష్ణ తెలిపిన మేరకు.. చాంద్రాయణ గుట్టకు చెందిన పాత నేరస్తుడు మహ్మద్ ఆవెజ్ అహ్మద్ (42) ఈ నెల 7వ తేదీన తన హోండా యాక్టివాపై కార్ఖాన పీఎస్ పరిధిలోని ప్రియా కాలనీలో మధ్యాహ్నం ఓ ఇంటి తాళం పగులగొట్టి మూడు వేల రూపాయల నగదు చోరీ చేశాడు. తర్వాత పీఎస్ పరిధిలోని జవహర్ రైల్వే కాలనీకి వెళ్ళి ఇనుప రాడ్‌తో తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారు వెండి ఆభరణాలు, నాలుగు వేల రూపాయల నగదు, సాంసంగ్ మొబైల్ చోరీ చేసి పారిపోయాడు. ఈ చోరీలకు ముందు తిరుమలగిరి పీఎస్ పరిధిలోని దుర్గా విహార్ కాలనీలో ఓ ఇంటి తాళం పగుల గొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

అడ్డగుట్ట: రైలు పట్టాల పక్కనున్న డ్రైనేజీ కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే ఎస్ఐ మాజీద్ తెలిపిన మేరకు.. అల్వాల్ రైల్వే స్టేషన్ – కావలరీ బ్యారక్స్ రైల్వే స్టేషన్ల మధ్యలోని రైలు పట్టాల పక్కనే ఉన్న డ్రైనేజీ కాలువలో సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృతదేహం శుక్రవారం ఉదయం కనిపించింది. వెంటనే సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ మార్చురీకి తరలించారు.











